క్లుప్తంగా

ఇంకుడుగుంతలు పూర్తిచేయాలి



సమీక్షలో అధికారులు

చిల్లకూరు: ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసే ఇంకుడు గుంతలను త్వరితగతిన పూర్తిచేయించాలని గృహనిర్మాణశాఖ ఈఈ మోహన్‌రావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ నిర్మలాదేవితో ఆయన సమావేశమై ఇంకుడుగుంతలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పారిచెర్ల వారిపాళెం, నెలబల్లిరెట్టపల్లి, తిమ్మనగారి పాళెం గ్రామాల్లో 52 జగనన్న కాలనీల పక్కా గృహాలకు ఇంకుడుగుంతలు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ చలమయ్య, గూడూరు ఏఈ షబ్బీర్, ఏపీఓ గిరిబాబు పాల్గొన్నారు.

12న గంగమ్మ కొలుపు

రాపూరు: రాపూరులో వెలసియున్న గంగమ్మ తల్లి కొలుపు ఈనెల 12 నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 12వ తేదీ ఉదయం 7 గంటలకు వీరగంధం, రాత్రి 7 గంటలకు గంగపెట్టినులుపుదల, 9 గంటలకు గంగ పెట్టి ఊరేగింపు, 13వ తేదీ ఉదయం నుంచి పొంగళ్లు సాయంత్రం 6 గంటలకు బద్దిగొర్రె కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు పీహెచ్‌సీ ప్రారంభం

చిల్లకూరు: చిల్లకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. దీంతో ఆర్‌అండ్‌బీ శాఖ పనులు త్వరితగతిన పూర్తిచేసి శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు చేతుల మీదుగా ప్రారంభిస్తారని చిల్లకూరు వైద్యులు బావనారాయణ గురువారం తెలిపారు.

సొసైటీ అధ్యక్షుడి పదవీకాలం పొడిగింపు

సైదాపురం: సైదాపురం సొసైటీ అధ్యక్షుడు గోగినేని శివకుమార్ పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ సొసైటీ కార్యాలయానికి గురువారం ఉత్తర్వులు అందాయని సీఈఓ బి. శ్రీనివాసులు తెలిపారు. సభ్యులుగా గజ్జల శివారెడ్డి, పి.నాగరాజు పదవీకాలాన్ని కూడా మరో ఆరునెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఈఓ తెలిపారు.

పీఏసీఎస్ అధ్యక్షురాలి పదవీకాలం పొడిగింపు



ఉత్తర్వులను అందుకుంటున్న శోభారాణి

ఓజిలి: కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షురాలి పదవీ కాలాన్ని మరో ఆరునెలలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో ఉత్తర్వులను సహకార సంఘం సీఈఓ రవీంద్ర నుంచి పీఏసీఎస్ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి అందుకున్నారు. కార్యదర్శి క్రిష్ణయ్య, నేత ఉచ్చూరు హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

పెంచలకోనలో వేలం పాటలు



వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

రాపూరు: పెంచలకోన దేవస్థానానికి సంబంధించి పలు రకాల వస్తువుల సరఫరాకు గురువారం వేలం పాటలు నిర్వహించినట్లు ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. అలాగే శుక్రవారం దేవస్థానంలోని మూడూ ఆలయాల్లోని శ్రీవారి హుండీ కానుకలను లెక్కించనున్నట్లు తెలిపారు. దేవస్థాన ప్రధానార్చకులు సీతారామయ్యస్వామి, సిబ్బంది హరీష్, పెంచలరెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

నేదురుమల్లి కృషితోనే రాష్ట్ర పండుగగా పోలేరమ్మ జాతర

వెంకటగిరి: పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కృషి ఉందని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద తెలిపారు. స్థానిక పోలేరమ్మ ఆలయం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శేతురాశి బాలయ్య, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు ధనియాల రాధమ్మ, కౌన్సిలర్లు కాసా కృష్ణమూర్తి, ఎస్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ



పీర్లను ఊరేగిస్తున్న ముస్లింలు

చిల్లకూరు: మండలంలోని ముత్యాలపాడు పంచాయతీలోని నాంచారమ్మపేట గ్రామంలోని పీర్ల చావడి వద్ద పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు.

సంక్షేమాన్ని చూసి ఆశీర్వదించాలి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న రామ్‌కుమార్‌రెడ్డి



కలువాయిలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కలువాయి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని, వైఎస్సార్‌సీపీని 2024 ఎన్నికల్లో మరోమారు గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలువాయి సచివాలయం-2 పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తులు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు. గడప గడపలో సంక్షేమ పథకాల వెలుగులు కనిపిస్తున్నాయని అన్నారు. టీడీపీ నాయకుల మోస పూరిత మాటలు నమ్మవద్దని, ఈ ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, పార్టీ కన్వీనర్ ఎంవి. కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, సర్పంచ్ డి.పెంచలమ్మ, నేతలు మాదాసు యజ్ఞపవన్, మేకపాటి వెంకట నరసారెడ్డి పాల్గొన్నారు.

నవరత్నాలే విజయానికి సోపానాలు

వెంకటగిరి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు అర్హులైన అందరికీ అందుతున్న నేపథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని, నవరత్నాలే మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని 12వ వార్డు పరిధిలోని మందరిల్లు ప్రాంతంలో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, కౌన్సిలర్ ఎస్ గోపాలకృష్ణ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, మున్సిపల్ వైస్‌చైర్మన్ శేతురాశి బాలయ్య, నేతలు నాగయ్య, పి. రామారావు, కడప బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

వెంకటగిరి: ప్రభుత్వ సేవలను లబ్ధిదారుల ఇళ్లకు చేరువ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను యూరప్‌లోని పలు దేశాలు అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నాయని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒక్క నెలలో లక్షల కుటుంబాలకు 11 రకాలు సేవలు సంబంధించి సర్టిఫికెట్ల పంపిణీ చేసి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరో చరిత్ర సృష్టించారన్నారు. తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని సచివాలయాల్లో 4,69,340 మంది లబ్ధిదారులకు సచివాలయాల్లో టోకన్ నమోదు చేయగా 4,56,053 మంది అర్హులను గుర్తించి 91శాతం సర్టిఫికెట్‌లను పంపిణీ చేశామన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో 85,435 మంది లబ్ధిదారులకు టోకెన్ నమోదు చేయగా 82,892 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి 97శాతం అమలు చేసినట్లు తెలిపారు. ఈమేరకు సచివాలయం వలంటీర్లు, అధికారుల సమష్టి కృషితో నెల వ్యవధిలోనే ఇంతమంది లబ్ధిదారులకు మేలు చేసిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీనేనని తెలియజేశారు. కలిసికట్టుగా పనిచేసి మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శాతరాసి బాలయ్య, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు కాసుల శివకుమార్, మున్సిపల్ విప్ పూజారి లక్ష్మి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు ధనియాల రాధమ్మ, జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు, వహిదా, పి.సుబ్బారావు, ఎం. జానకిరామయ్య పాల్గొన్నారు.

సంక్షేమంతో పేదల అభ్యున్నతి



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట రూరల్: నిరుపేదల కష్టాలను దూరం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పాటు నవరత్నాలను అమలు చేస్తున్న ఘనత సీఎంకే దక్కిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఇలుపూరు, నూకపాళెం, ఉగ్గుముడి, మతకాముడి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. 740 ఇళ్లను ఎమ్మెల్యే సందర్శించి లబ్ధిదారులతో మమేకమయ్యారు. పథకాల లబ్ధిని వివరిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాల బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకుని సీఎం అయిన వెంటనే జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 98శాతం పూర్తి చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సంపూర్ణ ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే కోరారు. సంక్షేమ పథకాలను చూసి ఆదరించాలని కోరారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, నేత జెట్టి వేణు పాల్గొన్నారు.

పేదలకు మంచి చేయడమే సంకల్పం

నాయుడుపేటటౌన్: ప్రతి పేదవాడికి మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంపై గురువారం నాయుడుపేట ఆర్ అండ్‌బీ అతిథిగృహం వద్ద ఎమ్మెల్యే విలేకర్ల సమావేశం నిర్వహించారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాలు మన వైపు చూస్తున్నట్లు వెల్లడించారు. జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన జగనన్న సురక్షలో అభ్యర్థనలు స్వీకరించి వాటిని పరిష్కరించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో జగనన్న సురక్షను విజయవంతంగా నిర్వహించిన ప్రతిఒక్కరిని ఎమ్మెల్యే అభినందించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ సి.కుమార్, నేతలు రాజారెడ్డి, మాధవరెడ్డి, చెంచయ్య, గోపాల్‌రెడ్డి, హరిరెడ్డి, మెస్ భాస్కర్‌రెడ్డి, దారారవి, పి. నాగార్జున పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



కొత్త సచివాలయాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి

కోట: మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి, ఆర్డీఓ కిరణ్‌కుమార్ పరిశీలించారు. కోట దళితవాడ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు జరిగిన సిమెంటురోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలించారు. దాదరాయిగుంట వద్ద నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను పరిశీలించారు. పూర్తిచేసుకున్న భవనాలను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. స్వర్ణముఖి పంటకాలువల రూపురేఖలు మార్చి కాలువలను ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి కాలువలను పరిశీలించి వారికి సూచనలిచ్చారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాల సమీపంలో శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించి పాఠశాలకు క్రీడాస్థలాన్ని అప్పగిస్తామన్నారు. అనంతరం గురుకుల పాఠశాలలను, క్రిస్టియన్లకు కేటాయించిన శ్మశాన స్థలాన్ని పరిశీలించారు. కోట అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్ రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవాని ఉన్నారు.

జగనన్న సురక్షలో 69,805 ధ్రువీకరణ పత్రాలు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

- ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: ప్రజాసమస్యల పరిష్కారానికి నెల రోజులుగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 69,805 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేలా ప్రజల వద్దకే అధికారులు వెళ్లే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. గూడూరు నియోజకవర్గంలో నెలరోజులపాటు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అర్హులైన ప్రజలకు ఆయా సచివాలయాల ద్వారా 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేశారని చెప్పారు. రాజ్యాంగం అంటే విలువలేని వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. జగనన్న మళ్లీ ఆశీర్వదించాలని ఆయన కోరారు. స్వచ్ఛ ఆంధ్రా సంస్థ చైర్‌పర్సన్ పానకా దేవసేనమ్మ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. గూడూరు ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బత్తిని విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఓడూరు యమునమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, రమేష్, అజీజ్‌ఖాన్, వినీష్, జేసీఎస్ కన్వీనర్ శ్రీహరి, మనుబోలు కృష్ణయ్య, ఓడూరు బాలకృష్ణారెడ్డి, భవాని పాల్గొన్నారు.

75 ఏళ్లలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో..

గూడూరురూరల్: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లలో ఎన్నడూ జరగని అభివృద్ధి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే జరిగిందని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని శ్రామికనగర్‌లో చేపట్టనున్న సీసీరోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణాలకు గురువారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరులో ఎన్నడూ చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ఏర్పడిన నాలుగేళ్లలో అనేక అభివృద్ధి పనులు చేసి చూపించామన్నారు. పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జోగి శివకుమార్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

గూడూరురూరల్: వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని గూడూరు ఒకటవ పట్టణ సీఐ హజరత్‌బాబు తెలిపారు. పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద గురువారం సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరిశుభ్రతకు దోహదపడాలి

చిల్లకూరు: వైద్య, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరిశుభ్రతకు దోహదపడాలని ఏంపీడీఓ నిర్మలాదేవి సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల్లో పనిచేసే వైద్యసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈఓపీఆర్డీ మాణిక్యం, పర్యవేక్షకులు రాము పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో మంటలు



సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మున్సిపాలిటీకి సంబంధించి జాతీయ రహదారికి, కాళంగి నదికి పక్కనే ఉన్న డంపింగ్‌యార్డులో మంటలు చెలరేగాయి. దీనిపై పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిబ్బంది మంటలను ఆదుపు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. కాళంగినదిలో ఇంజిన్లు ఏర్పాటు చేసి నీళ్ల పంపింగ్ చేసి మంటలను ఆదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

సత్కారం



జ్యోతి దంపతులకు సత్కారం

దక్కిలి: మండలంలోని కందలవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్లుగా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయిన తోట జ్యోతి అనే ఉపాధ్యాయురాలిని గురువారం పాఠశాల సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం రత్నప్రభ, ఉపాధ్యాయులు సరళికుమారి, డీ పెంచలయ్య, ఎంపీపీ జి.రాజశేఖర్, ఎస్ఐ నాగరాజు, ఎంపీటీసీ సభ్యురాలు మొలకల వెంకటరమణమ్మ, సర్పంచ్ శనగా వేమక్క పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం



పాలక మండలి సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

వాకాడు(చిట్టమూరు):చిట్టమూరు పీఏసీఎస్ పాలక మండలి నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం చిట్టమూరులో జరిగింది. గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పాల్గొని పాలక మండలిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన చైర్మన్‌గా మేరిగల మధుసూదన్‌రావు, కమిటీ సభ్యులుగా నాగముంతల సుబ్బయ్య, పెళ్లకూరు బంగారయ్య, పదవి బాధ్యతలు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

సంచారజాతులను ఆదుకోవాలని వినతి

వెంకటగిరి: సంచార జాతులకు మేలు చేసేవిధంగా రిజర్వేషన్లు కల్పించడం, కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో సీడ్ పథకం వర్తింపజేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గురువారం ఆయన నివాసంలో సంచార జాతుల కులాల ఆర్థిక, సామాజిక హక్కుల సాధన కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తుపాకుల వెంకటేశ్వర్లు మునివెంకటేశ్వర్లు, కె.ధనలక్ష్మి, రమణయ్య, సరళ, సురేఖ, టి చంద్రకాంత్, వెంకటరావు, నాగరత్నం, శీనయ్య పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం



రాపూరులో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న శారద



ఓజిలిలో..

రాపూరు: తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శారద, రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. రాపూరు, గోనుపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. హెల్త్‌సూపర్ వైజర్ లింగమూర్తి, ఏఎన్ఎం కాంతమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, షాబీరా, ఉమ, రమాదేవి, ఆసీఫా, రాజమ్మ పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: సగుటూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. వైఎస్ ఎంపీపీ లెక్కలప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు. అదేవిధంగా కర్రబల్లవోలు వడ్డిపాళెం, కర్రబల్లవోలు,ఆర్మేనిపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సూపర్‌వైజర్ సుజన, విజయమ్మ, పెంచలమ్మ, సుబరత్నమ్మ, కవిత, గౌరీ, వాణి, శ్రీదేవి, జయరామయ్య పాల్గొన్నారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు:తాళ్వాయిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. సూపర్‌వైజర్ సాయిలక్ష్మి తల్లిపాలలో లభించే పోషకాలు, వాటి ప్రత్యేకతలపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్ పోషణ కిట్ల పంపిణీ

వెంకటగిరిరూరల్: అమ్మపాళెంలో వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తమ్మూరు మస్తాన్‌రెడ్డి బంగారుపేట పీహెచ్‌సీ వైద్యులు పల్లవి పాల్గొన్నారు.



పెళ్లకూరులో..



అమ్మపాళెంలో కిట్ల పంపిణీ

సామూహిక సీమంతాలు



తమ్మినపట్నంలో నిర్వహిస్తున్న సీమంతాలు



గూడూరులో..

చిల్లకూరు: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించారు. తీర ప్రాంతంలోని తమ్మినపట్నం, ఏరూరు దళితవాడ, బల్లవోలు చింతవరం గ్రామాల్లో గర్భిణులకు గురువారం సీమంతాలు నిర్వహించారు. గర్భిణులను ఆశీర్వదించి వారికి పసుపు, కుంకుమ అందించారు. తమ్మినపట్నంలో సర్పంచ్ నెల్లిపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే బల్లవోలు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివజ్యోతి చేతులమీదుగా టీహెచ్‌ఆర్‌ను అందజేశారు.

గూడూరురూరల్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని బాలాజీ పిండిమిల్లు వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్త విజయమ్మ, హరిత పాల్గొన్నారు.

డీసీ కండ్రిగలో తీరనున్న ఫ్లోరైడ్ సమస్య

- నేడు మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా వాటర్‌ప్లాంట్

వెంకటగిరిరూరల్: మండలంలోని సోమసానిగుంట పంచాయతీలోని ధర్మచాట్లవారి కండ్రిగ ఎస్టీ కాలనీలో నెలకొన్న ఫ్లోరైడ్ సమస్య తీరనుంది. ఈ గ్రామంలో తాగునీరు ఫ్లోరైడ్ కారణంగా కొంత మంది గిరిజనులు కిడ్నీ వ్యాధులకు గురై బాధపడుతున్నారు. ఇక తమ సమస్య తీరదన్న తరుణంలో యానాదుల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ కొద్దిరోజుల క్రితం గ్రామంలో పర్యటించి గిరిజనులు బాగోగులపై ఆరా తీశారు. ఫ్లోరైడ్ నీళ్ల తాగడం వల్ల చాలామంది అనారోగ్యానికి గురికావాల్సిన పరిస్థితులు నెలకొన్నట్లు గుర్తించి ఎంపీడీఓ, తహసీల్దార్‌ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవచూపాలని కోరారు. స్పందించిన అధికారులు రూ.4.50లక్షలతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్లాంట్‌ను నేడు వడిత్యా శంకర్‌నాయక్ ప్రారంభించనున్నారు.